# రేవంత్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

■ మున్నూరు కాపు సంఘం నాయకులు



జగిత్యాల : విలేకరులతో మాట్లాడుతున్న బాదినేని రాజేందర్



వెల్గటూర్: రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జగిత్యాల, అక్టోబర్ 15: పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, యావత్ మున్నూ రు కాపు జాతికి క్షమాపణ చెప్పాలని జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బాదినేని రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాజకీయ కురువృద్ధుడు, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, 12 ఏళ్లు మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన బీసీ నేత, మున్నూరు కాపు నాయకుడు పొన్నాల లక్ష్మయ్యను, అగ్ర కుల అహంకారంతో అవమానకరంగా మాట్లాడారన్నారు. రేవంత్ రెడ్డి ఖబర్దార్ అని, ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో తిరగనివ్వమని, అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను అగ్రకుల అహంకారంతో రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శీలం ప్రవీణ్, బండారి రాజ్ కుమార్, దీటి అంజయ్య పటేల్, సిరిపురం రాజేశం, భారతపు లింగా రెడ్డి, చిట్ల రవీందర్, ముద్దం నాగరాజు, పాము సత్యం, బోనగిరి మల్లారెడ్డి, మాసం పెద్ద రమేశ్, మాసం రమేశ్, అయ్యోరి సుధాకర్, బూసి వెంకట్ రెడ్డి, జున్ను రమేశ్, మధుకర్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 15: రేవంత్‌రెడ్డి మున్నూరు కాపులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్రంలో తిరగనివ్వమని వెల్గటూర్ మండల మున్నూరు కాపు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టబొమ్మను దహనం చేసి, ధర్నా రాస్తోరోకో చేశారు. కార్యక్రమంలో ఈ సంఘం మండలాధ్యక్షుడు కస్తూరి హనుమాండ్లు, గౌరవాధ్యక్షుడు బూసర్తి గంగారాం, నాయకులు కుమ్మరి వెంకటేశ్, కొత్త సత్తయ్య, మోతె గంగారాం, పూదరి రాజేందర్, కస్తూరి రమేశ్, కొత్త తిరుమలేశ్, కోల భీమయ్య, వనపర్తి సహదేవ్, కొత్త శ్రీహరి, కర్ణమామిడి శ్రీను, కొత్త హరీశ్, బండారి తిరుపతి, కట్కం వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి

## నందగిరిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

పెగడపల్లి, అక్టోబర్ 15: నందగిరి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, మంత్రి ఈశ్వర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, నందగిరి గ్రామానికి కేటాయించిన నిధులు, జరిగిన అభివృద్ధిని వివరించారు. పలు కుల సంఘ భవనాల వద్ద సంఘ నాయకులను కలిసి తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఆరెల్లి లక్ష్మీరాజం, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాల రవి, సంఘ నాయకులు మారంపల్లి అనిల్, మక్కపల్లి మల్లేశం, ధనాల రాయలింగం, ధనాల పరుశరాం, రాజలింగయ్య, రాములు, సాయన కనకయ్య, గోపి పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 15: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చింతల తిరుపతి అన్నారు. ఆదివారం ఎండపల్లి మండలంలోని పడకల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కంది లావణ్య-విష్ణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గాదె లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామ అద్యక్షుడు మేకల అంజి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాదాసు సత్తయ్య, కో ఆర్డినేటర్ తాళ్లపల్లి సత్తయ్య, వార్డు సభ్యులు సత్తయ్య, శ్రీనివాస్, కుమార స్వామి, మల్లయ్య, ప్రవీణ్, కుమార్, వజ్రమ్మ, మధుకర్, నాయకులు జానీ, కందికట్ల రాజేశం, అనిల్, నిమ్మ రాము, అనిల్, తిరుపతి ఉన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అత్యుత్సాహం

■ పార్టీలోకి రావాలని బీఆర్ఎస్ పొలాస మాజీ సర్పంచ్‌పై ఒత్తిడి
■ బలవంతంగా పార్టీలోకి ఆహ్వానం
■ గంటలోపే మళ్లీ బీఆర్ఎస్ కండువా కప్పుకున్న నాయకుడు



మాజీ సర్పంచ్ శంకరయ్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సంబురాల్లో 'జై బీఆర్ఎస్' అంటూ నినదిస్తున్న శంకరయ్య

జగిత్యాల, అక్టోబర్ 15: ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ లీడర్లకు ఇష్టం లేకున్నా బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారు. అయితే ఆదివారం పొలాసకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌ను సైతం అలాగే పార్టీలో చేర్చుకోగా, ఆయన కాంగ్రెస్‌లో ఉండలేకపోయారు. రెండు గంటల్లోనే 'గులాబీ కండువానే నా ఊపిరి' అంటూ కండువా కప్పుకొని బీఆర్ఎస్ సంబురాల్లో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉండేది. అయితే కొన్నేండ్ల క్రితమే కాంగ్రెస్ చేతి నుంచి ఆ గ్రామం చేజారిపోయింది. అదే సమయంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన జీవన్ రెడ్డి, ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవితో తిరిగి పట్టు సాధించేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మేల్ల శంకరయ్యను పార్టీలోకి రావాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. ఆదివారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందితే పరామర్శించేందుకు వెళ్లిన జీవన్ రెడ్డి, శంకరయ్యకు ఇష్టం లేకున్నా బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అయిష్టంగానే ఉన్న శంకరయ్య కాంగ్రెస్ కండువాను పక్కన పడేసి రెండు గంటల్లోనే మళ్లీ బీఆర్ఎస్ కండువా వేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో జరగిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సంబురాల్లో పాల్గొన్నారు. కాగా, ఇతర పార్టీల నాయకులకు ఇష్టం లేకున్నా ఒత్తిడి చేసి మరీ పార్టీలోకి చేర్చుకుంటున్న జీవన్‌రెడ్డి తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తున్నది.



రూ.1.13లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్న చిననాటి మిత్రులు

## బాధిత కుటుంబంపై మిత్రుల ఔదార్యం

### రూ.1.68లక్షల ఆర్థిక చేయూత..

జగిత్యాల/ధర్మపురి, అక్టోబర్ 15: ఇటీవల ధర్మపురి పట్టణంలోని ఓ కిరాణా షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకొని కిరాణంలోని సాయగ్రి అగ్నికి ఆహుతైంది. దీంతో ఆ కుటుంబం దిక్కుతోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతుండగా.. మిత్రులు, వర్తక వ్యాపారులు అండగా నిలిచి ఆదివారం కుటుంబాన్ని ధర్మపురిలో పరామర్శించి రూ.1.68 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన మహంకాళి రాధాకృష్ణ జైన రోడు వైపు ఓ కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. అయితే ఈ నెల 9న తన కిరాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి, కిరాణంలో ఉన్న సామాన్లు అన్నీ బుగ్గిపాలయ్యాయి. కిరాణంతో పాటు ఇంటి ఫర్నీచర్, బట్టలు దహనమయ్యాయి. దీంతో రాధాకృష్ణ మిత్రులు స్పందించి రూ.1.68 లక్షలు అందించారు. రాధాకృష్ణ చిన్ననాటి మిత్రులు రూ.1.13లక్షల విలువైన చెక్కును అందించారు. అలాగే జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యుల సహకారంతో రూ.55 వేలు అందించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.శ్రీకాంత్‌రెడ్డి, ఎఫ్ఎమ్‌సీజీ ఊటూరి నవీన్, జగిత్యాల వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, శ్రీకాంత్, సంపత్‌కుమార్, భూమేశ్, శ్రీనివాస్, ప్రభాకర్, చిన్ననాటి మిత్రులు బోయినపల్లి ప్రసాదరావు, జొన్నల బద్రీనాథ్, కుమార్, మహేశ్, రమేశ్, ప్రసాద్, సతీశ్, లక్ష్మణ్, అక్తర్ పాల్గొన్నారు.

## చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న హరిచరణ్‌రావు

మేడిపల్లి, అక్టోబర్ 15 : కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు అన్నారు. ఆదివారం మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు వేయాలని ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, ఎంపీటీసీ పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, కేడీసీసీ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా హరేందర్

కొడిమ్యాల, అక్టోబర్ 15: తిర్మలపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా గ్రామ మాజీ సర్పంచ్ చెట్‌పల్లి హరేందర్‌ను నియమించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ ఆదివారం తెలిపారు. పార్టీ యూత్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన మిరుదొడ్డి లక్ష్మణ్‌ను నియమించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగుల మల్లేశం, మండల నాయకులు ఉన్నారు.

## వైఎస్సార్ కాలనీలో మద్యం పట్టివేత

మెట్‌పల్లి, అక్టోబర్ 15: పట్టణ శివారులోని వైఎస్సార్ కాలనీలో బెల్ట్ షాపుపై ఆదివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. రూ. 11 వేల విలువైన 10 లీటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌షా పు నిర్వాహకుడు పంగ రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక

మల్యాల, అక్టోబర్ 14: మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మల్యాల సహకార సంఘం అధ్యక్షుడు ముత్యాల రాంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

WANTED

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310252-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194